5

# ఎల్లప్పుడూ మంచి ధైర్యము గలవారమైయున్నాం

## 2 కొరింథీయులకు 4:8-5:10

"వెలిచూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము" (5:7).

గతంలోవున్న రికార్డులను, సంఘ సమాచార పత్రికలను ఆధారంగా చేసుకొని మన స్థానిక సంఘ చరిత్రను వ్రాయాలని కోరితే ఒక ప్రత్యేకమైన అంశం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది, అది అన్ని సంఘాల్లో సామాన్యంగా జరిగే విషయమే. మన రికార్డులను తిరగేస్తుంటే గతంలో మనం ఎంతో కుతూహలంతో అనేక క్రొత్త క్రొత్త సేవా కార్యక్రమాలను ప్రారంభిచామని తర్వాత మనలోని ఉత్సాహం చల్లబడి పోవడంవల్ల "నిరుత్సాహ హృదయాలవల్ల" ఆ కార్యక్రమాలు వాటంతట అవి ఆగిపోయాయని తెల్సుకోగలం. ఉదాహరణగా బస్‌ద్వారా పరిచర్య, గృహ సందర్శనాలలాంటివి ఎప్పుడైనా మనం ఏదైనా ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నప్పుడు వాలంటీర్లు కావాలంటూ ప్రకటనచేసినప్పుడు మనం చాలండోయ్ అనేవరకు వస్తూనేవుంటారు. ఇక ఆ కార్యక్రమం ముగిసేసరికి ఎవరో ఒకరో యిద్దరో ఆఖరువరకు వుండేవారు. చివరకు వాళ్ళుకూడ "నిరుత్సాహ హృదయులు"గా (ఉత్సాహం చల్లబడిపోయి) మిగిలి పోతారు. ఎంతో ముఖ్యమైన సేవాకార్యక్రమాల్ని అర్ధాంతరంగా విడచిపెట్టడం జరగడంవల్ల ఇక క్రొత్త సేవా కార్యక్రమాలు కూడ యింతేగదా అన్న సందేహం మనకు కలుగకపోదు.

ఈ విధానం ఎంతో మంది సమర్థవంతులైన వారు సైతం "మేం చేయగలిగినది మాత్రం ఏముంటుందంటూ" చేతులెత్తడం తప్పడం లేదు. నాకు తెలిసినంతవరకు ఏ సంఘం కూడ తన సేవా కార్యక్రమంలో యిలాంటి నిరుత్సాహానికి గురికాకుండా వుండడం నేను చూడలేదు. బస్ ద్వారా జరిగే సేవా కార్యక్రమానికిగాని, లేదా గృహ సందర్శన కార్యక్రమానికి గాని నడిపించే నాయకులుగావున్నవాళ్ళు సైతం కొంత కాలం జరిగేసరికి "నిరుత్సాహపడి" వాలంటీర్లు కూడ దొరక్క యాతనలు పడుతుంటారు. సండే స్కూలు టీచరు సైతం సంవత్సరాల పొడగునా యిదే విధానం. ఇక సంఘపెద్దలు వారి పరిచర్యలో అలసటకు గురౌతున్నారు. యిక్కడ పెద్దల సమస్య అనవచ్చు. "ఏదో చేసి సాగిపోదామంటూ" మనలో అనేకులం కార్యక్రమాలు మొదలు పెడతాం; తర్వాత అది జరుగుతుందా? అంటూ అనుమానానికి గురౌతాం. చివరకు నేను గ్రహించిందేమంటే మనకొచ్చిన ప్రమాదం మంచి ఆలోచనలు లేక కాదు (లేక) సమర్థవంతులైన వ్యక్తులు లేకుండటం కాదు. మన సమస్యల్లా "నిరుత్సాహమే."

మనం యథార్థంగా చెప్పాలంటే, సంఘాల్లోని అనేక పరిచర్యలు చాలా

నిరుత్సాహవంతంగావున్నాయి అని చెప్పగలం. ఒక సండేస్కులు టీచరు ఆమెగాని అతడుగాని ఏదైనా ప్రత్యేకతను తీసుకురాగలిగిందా తీసుకురాగల్గినాడా అనేదే. ఒక వేదికనుండి పరిచర్య చేసే సేవకుడు సైతం, తాను చేసే ప్రతి పనిని తూకం వేసిచూసి ఆనందించే నాగరిక సంస్కృతిలో తానున్నానని తెలుసుకుని కూడా కేవలం కొన్ని ఫలితాలను మాత్రమే పొందగలుగుతున్నాడు. మారిన జీవితాలను నీవే కొలమానంతో కొలుస్తున్నావు? ఒక సంఘ క్షేమాభివృద్ధికి నీ ప్రయత్నాలు దోహదంచేశాయని ఎలా తెలుసుకోగలవు? సభ్యత్వంలో అభివృద్ధి పంథాలో దూసుకెళుతున్న సంఘాలు సైతం ఆత్మీయ అభివృద్ధి ఎంతవరకుందా అన్న అంచనా వేయలేని స్థితిలో ఉన్నాయి. మన విజయాలనే మనం బేరీజు వేసి చూచుకోలేని స్థితిలో ఉన్నాం కాబట్టి, అసలు మన పని ఏమైనా చైతన్యం కలిగించిందా అన్న ఋజువులను వేయక్కరలేక పోతున్నాము. మనం ఏ క్రొత్త రకమైన విధానమైన విద్యావిభాగం, ఋణం లేకుండా కట్టబడిన భవనం, సంఘ హాజరు ఎలా అభివృద్ధిలోవుందో అన్న అంశాలు చూపిస్తూ మన విజయాలను ప్రదర్శిస్తాం, ఇంత చేస్తూ కూడ మనం విజయవంతమైన పరిచర్యకు యింకా యింకా ఎంతో చేసేదివుందని ఈ కొద్ది ఋజువులకంటే యింకా ఎక్కువ ఋజువులున్నాయన్నట్టున్నాము.

"అధైర్యపడడ"మంటే నిరుత్సాహపడడమే, ఒక RSV అనువాదంలో చూస్తే 4:1, 16లో అలా అర్థం వచ్చేటట్టున్నది, ఇక్కడ ఎగ్కాకైన్ (*egkakein*) అనే మాట క్రొత్త నిబంధనలో "అధైర్యం" పడినప్పుడు సంఘం ఒంటరి కాదు అనే భావంతో తరుచుగా వాడబడింది. ఈ అధైర్యపడడం అనే మాట క్రొత్త నిబంధనలో వ్రాయబడిన విధానం చూస్తే క్రైస్తవులు ఎల్లప్పుడూ అధైర్యానికి గురయ్యేవారని తెలుస్తుంది. యేసు తన శిష్యులను ప్రోత్సాహపర్చడానికి చెప్పిన ఒక ఉపమానం మనకు గుర్తుకొస్తుంది. ఒక విధవరాలు ఒక అన్యాయస్థుడైన న్యాయవాధి దగ్గర తన విన్నపాన్ని పట్టువిడవకుండ అడగడం గురించిన ఉపమానం: "వారు విసుకక నిత్యము ప్రార్థన చేయుచుండాలి" అనడానికి ఆయన ఈ ఉపమానాన్ని చెప్పియున్నాడు (లూకా 18:1). దేవుని రాజ్యం రావాలంటూ శిష్యులు చేస్తున్న ప్రార్థనకు ఎలాంటి ఫలితాలు రావడం లేదు కాబట్టి ఈ ఉపమానాన్ని ఆయన చెప్పవలసివచ్చింది.

అనేక సార్లు, పౌలు "అధైర్యపడకండి" అంటూ సలహాయిచ్చేవాడు. ఈ మాటనే గలతీయులలో (6:9) థెస్సలొనీకయులకు (2 థెస్సలొనీకయులకు 3:13) అంటూ "మీరైతే మేలుచేయుటలో (ఎగ్కెయిన్ [*egkakein*] విసుకవద్దు" అంటున్నాడు. తన శ్రమలను చూచి "అధైర్యపడవద్దు" అంటూ ఎఫెసీయులను కూడ హెచ్చరించాడు పౌలు. సేవ అనేది అనేక శ్రమలు శోధనలతో కూడుకొనివున్నది కాబట్టి "అధైర్యానికి" దారితీస్తుండవచ్చునన్న ఉద్దేశం పౌలుకు తెలుసు.

ఒక సందర్భంలో పౌలు "మేము అధైర్యపడము" అన్నాడు (2 కొరింథీయులకు 4:1, 16). ఈ మాటను పౌలు మరీ మరి అనడానికి కారణం కొరింథీయులతో అతను తరచుగా సంభాషిస్తున్నాడు కాబట్టి. ఇంకో కారణమేమంటే తనను తన పరిచర్యను సవాలు చేసి నిరుత్సాహ పర్చడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు కాబట్టి. పౌలు శారీరక బలహీనత, దుర్భరమైన పరిస్థితులు అనేక ఓటమిలు యివన్నీ అతడు ఒక ఓడి పోయిన, అధైర్యపడిన వ్యక్తిలా ఉండిపోవలసిన పరిస్థితులే! మరి మానవ ప్రమాణా లను బట్టి చూస్తే, అతని పరిచర్య ఓడి పోయిన పరిచర్యగా మిగిలిపోయివుండేది. ఈ కొరింథీ సంఘం ఎంత పెద్దదో మనకు తెలియదు

గాని, అదెప్పుడు ఆటంకాలు కలిగించే సంఘంగా; తిరుగు బాటు సంఘంగా ఉంటుంది. పౌలు తాను చేస్తున్న సమర్పణాయుతమైన సేవ ద్వారా తన ఆరోగ్యాన్ని పాడుచేసుకోవడం, చివరకు విజయవంతమైన సేవ జరుగుతుందనడానికి ఏ ఆస్కారాలు కనబడక పోవడం చూచిన అతని ప్రత్యర్థులు అతన్ని దేనికి పనికిరాడని "బాహ్యంగా కృశించిపోతున్నాడని" (4:16) చివరకు ఫలితాన్ని సేవకు సమర్పించుకున్న అవివేకి అని దుమ్మెత్తిపోస్తున్నారు.

ఈలాంటి పరిస్థితుల్లో ఎవరైనా నిరుత్సాహానికెందుకు గురికారు? "అధైర్యపడకండి" అంటూ పదిమందికి సలహాయిచ్చే పౌలు స్వభావాన్ని మనం గమనించినట్లయితే మనం చేస్తున్న సేవ ప్రస్తుతానికి ఫలితాలు లేనివిగా కనబడినప్పటికి అధైర్యపడకుండా సేవ కొనసాగించాలన్న ఉత్సాహాన్ని పౌలు ద్వారా పొందుచున్నామని గ్రహించాలి. ఇక్కడ 4:16 నుండి 5:10 వరకు తన సేవకుగల కారణాన్ని వివరిస్తున్నాడు. అంటే తన సేవకు వచ్చిన ఫలితాలు అంచనావేయడానికి కనబడనప్పటికి, ఇతరులకు సైతం బాహ్యంగా కనబడనప్పటికి తానైతే సేవను ఆపకుండ నమ్మకంగా కొనసాగిస్తున్నాడు.

## మేము దృశ్యమైనవాటినే చూడక (4:16-18)

వాస్తవంగా చూస్తే పౌలు "అధైర్యపడడానికి" అనేక ఆస్కారాలున్నాయి. అతని "బాహ్య పురుషుడు" కృశించుచున్నాడు (4:16). అంతులేని "శ్రమలు, శిక్షలు" సేవను ఆపివేయడానికి బలమైన కారణాలైయుండవచ్చు. ఎంతోమంది దృష్టిలో, అతనొక వోడిపోయిన వ్యక్తి అని. 2 కొరింథీ అంతటిలో పౌలు యొక్క శరీరిక బలహీనత బాహ్య శ్రమలు ప్రధానమైన కారణాలైయుంటాయి (పోల్చు 4:7, 8). అతనెప్పుడూ క్రీస్తుకోసం మరణించుచున్నాడు (4:10, 11; పోల్చు 1 కొరింథీయులకు 15:31; రోమీయులకు 8:36). తాను పిలువబడిన పరిచర్యను గమనిస్తే లోకపు మాటల్లో చెప్పాలంటే "నిరుత్సాహానికే" అని చెప్పడానికి అన్ని ఆస్కారాలున్నాయి.

అతని ప్రయత్నాలన్ని ఏమైపోతున్నాయో అన్న విషయం తెలియకున్నప్పుడు ఎవరైనా అధైర్యపడకుండ ఉండగలరా? ఒకవేళ మనం చేస్తున్న పని ఫలవంతమైందని మనకు తెలిస్తే మనలా అనేకులు ఏ శ్రమనెదుర్కొడానికైనా ఏలాటి బాధను తట్టుకోడానికైనా సిద్ధంగా ఉంటారు. భవిష్యత్తులో ఏలాంటి సూచనలు కనిపించనట్లయితే మనం విడిచిపెట్టాలనుకుంటాం. మన సంఘాల్లో అనేకులు చేస్తున్న త్యాగాలకు ఫలితాలు లేకున్నప్పుడు, బహుశా వాటిపై మరణ చాయలు తచ్చాడుతున్నాయనడంలో సందేహంలేదు.

కాని విశ్వాసపు నేత్రాలతో, సమర్పణకు, ఫలితాలకు గల మధ్య సంబంధాన్ని పౌలు చూస్తూ అవి ఒక విధంగా తనను ప్రోత్సహించాయి అని భావిస్తున్నాడు. "కృశించిపోవడం," శ్రమలు రావడం అనేది బాహ్య పురుషునికి అనగా, భౌతికానికి కొద్దిపాటిదే (పోల్చు 12:9ff). అతని భార భరితమైన సేవ ద్వారా యితరులుండి ఎదుర్కొన్న శ్రమలు హింసల ద్వారా బహుశా అతని శరీరం కృశించి పోతూవుండి యుండవచ్చు, కాని నిద్రలేమి రాత్రంతా జాగరణలవల్ల అతని వ్యక్తిత్వమేమియు దెబ్బతిన లేదు. అతని శ్రమలు "తాత్కాలికమేనని" (ఎలాఫ్రన్ *elaphron)*, మరియు బహు "తేలిక" (పారాటక *parautika*) అని పౌలుకు తెలుసు. మొదటి మాట ప్రకారం రాబోవు మహిమ ఎదుట యిప్పటి శ్రమలు ఎన్నదగినవి కానివని పౌలుకు తెలుసు. ఈలాంటి కాలపు శ్రమలెన్నయినా వచ్చే శాశ్వత మహిమ ముందు

అంతగా ఎంచదగినవికావు, అతని పరిచర్య ద్వారా వచ్చేమేళ్ళముందు అవి లెక్కకు రావు.

ఒక పని "శాశ్వతమైనది" అని నిశ్చయించుకొన్నవారు ఎవరైనా ఎంతో కష్టతరమైన పనిలోనైన నిమగ్నమైయుంటారు. ఆ పని ఒక సంవత్సరం పాటు ఏదైనా వృత్తి విద్యనిమిత్తమై బయటికి వెళ్ళితే అది మొదట్లో శాశ్వతమైనదేనని అనుకుంటారు. ఆ రోజుల్లో నేను కాలేజినుండి ఎండాకాలం సెలవలకు ఆయా కష్టతరమైన పనులకు వెళ్ళేవాణ్ణి ఇప్పుడు ఆ సంవత్సరాలు గడిచిపోయాయి, ఆ వేసవి కాలపు సెలవుదినాలు కొద్దిపాటివిగా కనిపిస్తాయి. చివరకు అవి శాశ్వతమైన ఫలితాలనందించాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ విధానమైన ఆలోచనే పౌలును నిరుత్సాహపడకుండ చేసింది. క్షణకాలంలోవుండే శ్రమలు "ఆ నిత్యత్వ విలువలముందు" ఎన్నతగినవికావు. ప్రస్తుతమున్న శ్రమలనుండి మనం త్వరగా బయటపడే మార్గం కోసం వెదక్కునే అవసరం లేదు. ఎందుచేతనంటే, శ్రమలు నిత్య మహిమా భారమును "మనకొరకు కలిగించుచున్నది." మన పరిచర్యలు ఎల్లప్పుడూ ఎందుకు కొలవదగిన విజయ సూచనలు కలిగి ఉండలేదు అనడానికి కారణం ఉంది. మనకు కనిపిస్తున్న అపజయాలు ప్రస్తుతం మనం చూడలేని వాస్తవ ఫలితాలకొరకు మనలను సిద్ధపర్చుతున్నాయి.

ఇలాంటి నమ్మకం పౌలు యొక్క సేవను ఉజ్జీవంలో నింపివేసింది. రోమీయులకు వ్రాస్తూ "మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట ఇప్పటికాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను" (రోమీయులకు 8:18) అంటున్నాడు. పౌలు ఇలా అడిగాడు,

> క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? ... వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడినవారము (రోమీయులకు 8:35, 36).

భవిష్యత్ పట్ల అతనికిగల నిశ్చయత, అతడు నిరుత్సాహానికి గురికాకుండ సేవలో ముందుకెళ్ళడానికి తోడ్పడింది.

మన సంఘాలకు గనుక ఒక చరిత్ర అంటూవుంటే అది "అధైర్యానికి" గురైన మన నాయకులు దెబ్బదిన్న సేవ గుర్తుకువస్తుంది. ఈ యుగ సంబంధమైన తొందరపాటు, అవివేకంవల్ల మనం నష్టానికి గురౌతున్నాము. మన మనస్తత్వం ఏమంటుందంటే ఏదీ కొద్దిపాటి ఫలితాలు సాధించడానికెందుకు యింతపెద్ద త్యాగాలు చేయడం అని అంటే భవిష్యత్ పట్ల పౌలుకు ఉన్న గొప్ప అవగాహనను గ్రహించకయున్నాం. ప్రారంభంలోనే "ఫలితాలు" చూడాలి అని మనం డిమాండ్ చేస్తుంటే మన సేవలో మనకు మంచి విశ్వాసం లేదని అర్థమవుతుంది. కేవలం విజయ సూచనలన్నీ కంటితో చూడాలి అని అనుకునే విధానంలో నష్టముంది. దీనికి వ్యత్యాసంగా, అదృశ్యమైనవి ఉన్నవి అన్న తన విశ్వాసంనుండి పౌలుకు (ధైర్యం) ఆత్మ విశ్వాసం కలిగింది:

"మేము దృశ్యమైనవాటిని చూడక అదృశ్యమైనవాటినే నిదానించి చూచుచున్నాము ... ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు" (4:17, 18).

పౌలు విమర్శకులు అతని పరిచర్యలోని "బాహ్య పురుషుణ్ణి" మాత్రమే కొలిచారు, మరియు వారు ప్రతి విషయంలోను కొరగాని వాటినే కనుగొన్నారు. కాని ఈ సేవకునిలో అదేంటో గాని ఆ స్ఫూర్తి, గొప్పతనం బైటకు "కనబడదు," ఒకవేళ కొలద్దామన్నా కొలవడానికి కుదరదు. "ఆంతర్య పురుషుడు" రోజురోజుకు నూతన పరచబడుచున్నాడు (4:16)

కాబట్టి, భవిష్యత్ ఫలితాలపట్ల భవిష్యత్ మహిమపట్ల పౌలు మాంచి నమ్మకంతో నిశ్చయంతో ఉన్నాడు. పౌలు క్రైస్తవ జీవితం ఎలాంటిదంటే యింకా భవిష్యత్‌లో అడుగు బెట్టకముందే బాధలు హింసలతో చితికిపోయిన సేవా జీవితం. 4:16లో ఈ విషయం "రోజు రోజుకూ" అంటూ ప్రస్తావించబడింది. "అది హృదయాలను స్పందిస్తుంది" ఆ మాట అనడంనుండే "బాహ్య పురుషుడు కృశించుట," "ఆంతర్య పురుషుడు" రోజు రోజుకూ నూతనపర్చబడుట ప్రారంభమవుతుంది. అదృశ్యమైన మహిమా భవిష్యత్‌వుందని పౌలుయొక్క ప్రగాఢ నమ్మకం; ఆ విధానమైన క్రైస్తవ జీవితం అతనిది. అసలు వర్తమాన కాలంలోని మహిమాన్వితం కూడ అతనికి అదృశ్యమే. ఎప్పుడూ కంటికి కనబడే చిహ్నాలు సూచనలు కొలవతగిన ఫలితాలు కావాలి కావాలి అనుకునే వారికి "రోజురోజుకు" ఏమి జరుగుతున్నదో చూడలేరు. పౌలైతే వర్తమానకాలంలో జరిగే ప్రతిదీ మంచిదేనని విశ్వాసంతో నమ్ముచున్నాడు.

ప్రతిరోజు ఎదుర్కొనే అనేక శ్రమలు యిబ్బందులవల్ల ఏం జరుగుతుందంటే "నూతన పర్చబడుట" (4:16) జరుగుతుంది. ఈ విషయాన్ని పౌలు తరుచుగా తన పత్రికల్లో వ్రాస్తున్నాడు, ప్రతి క్రైస్తవుని అనుభవంలోకూడ ముమ్మాటికి అదే: ఎప్పుడైతే వారు క్రీస్తులో "నూతన సృష్టిగా" మారినారో అప్పటినుండి (5:17). ఏదో ఒక్క సారి మాత్రమే ఒక సందర్భంలో మాత్రమే దేవుని శక్తి ద్వారా "నూతనత్వం" పొంది ఆగిపోవడం కాదుగాని "నూతనత్వంలో" సాగిపోవడమే. ఈ "నూతనత్వం" నిత్యం కొనసాగేదే; అది వారిని కొనసాగింపచేయు శక్తి అంటూ నొక్కి వక్కాణిస్తున్నాడు పౌలు. "నూతన పరచబడిన" మనలోని భాగమును ప్రస్తావించుట "రూపాంతరం చెందిన" దేవుని సేవకుని గురించి ప్రస్తావించిన ప్రతిపాదన లాంటిదే (3:18). పై రెండు విషయాల ద్వారా క్రైస్తవుడనబడినవానికి దేవుని శక్తి సహాయాలు సమృద్ధిగా సంసిద్ధంగావున్నాయనియు యిక అతడు "అధైర్య పడడానికి" ఏ అవకాశం లేదని తెలుస్తుంది. "రోజురోజుకు" అతనిలోని దేవుని శక్తి దేవుడతనికిచ్చిన పరిచర్యకు సిద్ధపరచునని అతడు ఎరుగును.

నూతన పరచబడుచున్న క్రైస్తవుని గూర్చి క్రొత్త నిబంధన ప్రస్తావిస్తుంది. రోమీయులకు వ్రాస్తూ, "మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సుమారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి" (రోమీయులకు 12:2) అంటున్నాడు. "మనస్సు మారి నూతనమగుట" అనేది గమనిస్తున్నాం, "ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు" (కొలస్సయులకు 3:10). ఈ నూతన పర్చబడడం అనేది దేవుని పని, అది మన పని కాదు. ఎప్పుడైన సరే మనం చేస్తున్న పరిచర్య కేవలం మన వనరులమీద ఆధారపడిందని మనం అనుకున్నట్లయితే మనం ఓడిపోతాం. దేవుడు మనలను విడిచిపెట్ట లేదు అని మనకు నిశ్చయితవున్నట్లయితే మనం "అధైర్యపడం," పడడానికి వీల్లేదు.

"బాహ్య పురుషుడు కృశించిపోవడం." మనకు "ఆంతర్య పురుషుడు దినదినము నూతన పర్చబడుచున్నాడు" అని పౌలు అనడంకొంత హాస్యాస్పదంగా అనిపించవచ్చు. తన శరీరం బలమును కోల్పోతుండగా అతను నూతన బలాన్ని పొందుచున్నాడని నమ్మకం కలిగియున్నాడు. ఆ నూతన బలం "ఆంతర్య పురుషునికి" చెందింది, అది ఎన్నటికి

“అంతరించిపోదు.” 4:8-10వరకు ఉన్న వాక్య భాగాల్లో చెప్పబడిన బాధలన్నింటికి మన దేహం గురౌతుంది. కాని ఈ బలహీనత ఆంతర్య పురుషునికి మాత్రం కాదు సుమా. మనాలోచనలకు యిష్టాయిష్టాలకు కారకుడు “ఆంతర్య పురుషుడే.” ఈ విషయాన్ని గురించి రోమా 7:22లో చెబుతున్నాడు. ఎఫెసీయులకు 3:15లో ఒక చక్కని ప్రార్థన చేశాడు, “మీరు అంతరంగ పురుషునియందు శక్తికలిగి ఆయన ఆత్మవలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించుచున్నట్లుగాను, తన మహిమైశ్వర్యముచొప్పున మీకు దయచేయవలెనని.” పౌలు విధానంలో బలమనేది అతని బలహీనతలోనేయుంది, ఎందుకంటే అపరిమితమైన దెబ్బలుగాని, నిద్రలేని రాత్రులు, జాగరణలు నిత్యత్వం కొరకు దైవసంకల్పితమైన తనలో బలపరచబడిన భాగమును క్షీణింప చేయలేదు.

అంతర్య పురుషుని శక్తి సామర్థ్యాలను చూడ లేనందున మరియు కొలవలేనందున పౌలు పరిచర్యను విమర్శించిన విరోధులు నమ్మడం కష్టమనేది నిస్సందేహం. పౌలుకున్న విశ్వాసంకంటె అతని ప్రత్యర్దుల డిమాండ్లు వాస్తవమైనవిగా మనకు కనిపించవచ్చు. మన సంఘ సమాచార పత్రికలో కూడ బాహ్యంగ కనబడగల్గే వాటినిగురించి నివేదిక సమర్పిస్తాం గాని దీని వెనుక, లోలోపల మనకు లభించిన వనరుల గురించి ప్రస్తావించం లేదా మన పరిచర్య శ్రేష్ఠమైనదని ఋజువు చేసుకోడానికి లోపలవున్న వనరులే కారణమని కూడ నివేదిక నిచ్చుకోలేము. పౌలు యొక్క విమర్శకులతో మనం కలిసి మనలను ప్రోత్సహించు కంటికి కనిపించువాటినే కోరుకొంటాం. చూడలేని శక్తితో పౌలుకు ఉన్న అనుభవం అతనిని “అధైర్యపడకుండనట్లు” చేసింది.

ఈలాంటి విలువలు మనం నేర్చుకోగల్గితే, మన పరిచర్య వినూత్న మార్గంలో పయనిస్తుందని తెలుసుకోగలం. మనం ఏ ఏ అపజయాల ఓటమికి గురౌతున్నామో వాటితోనే బలాన్ని పొందగలం. మన ఓటమి మనలను బలమైన విజయవంతమైన కార్యాలకు ప్రోత్సహిస్తుంది. పరిచర్యలకు ప్రారంభంగా ఉంటుంది. సంఘంలో కలతలు కక్షలు ఒడుదుడుకులు మనం ఆత్మీయంగా యెదగడానికి సోపానాలై యుంటాయి. కొన్నిసార్లు మన విశ్వాసాన్ని సవాలుచేసే అనారోగ్యం సైతం ఆత్మీయ వనరులు ప్రోది చేసుకోడానికి ఆస్కారమవుతాయి. కాబట్టి ఒక శ్రేష్ఠమైన క్రైస్తవ్యం “బాహ్యపురుషుని” విజయం కాదు గాని విలువకట్టలేని “ఆంతర్య పురుషుని” శక్తిపైనే తన దృష్టినుంచుతుంది.

## ధైర్యముగలవారమైయున్నాము (5:1-10)

5:1-10లో పౌలు “అదృశ్యమైన” వాటిని గురించి వివరించుచున్నాడు, “నిత్యమైన” వాటిని గురించి ప్రస్తావిస్తున్నాడు. ఈ వివరణ చిహ్నాలద్వారా వివరించబడింది. ఈ లోక “గుడారాన్ని” వదలి పెట్టి మరో “భవనంలోకి” వెళ్ళిపోతున్నాం. నూతన వస్త్రాలను ధరించుకొనులాగున “పరలోకమునుండి వచ్చు మన నివాసమును ధరించుకోబోతాం” (5:2). మన నివాసమును ధరించుకొనుటవలన, మనం నగ్నంగా కనబడం (5:3). ఈ మాటలు అంత సులువుగా అర్థం కావు. భవిష్యత్ జీవితమును గురించి వర్ణించుటకు పౌలు మాటలనే వాడడం మన ధోరణిగా కనుపిస్తుంది. నేను వెడలివెళ్ళి క్రీస్తుతో కూడ ఉంటాను అనే విషయం పౌలు తరచుగా ఉపయోగించేవాడు (ఫిలిప్పీయులకు 1:23). కొరింథీయులకు మొదటి పత్రికలో క్రీస్తు తిరిగి రావడం గురించి ప్రస్తావిస్తూ ఆయన

వచ్చినప్పుడు ఆయనయందు విశ్వాసముంచినవారు ఆయనతో సజీవులుగా ఉంటారు అన్నాడు (1 కొరింథీయులకు 15:23). థెస్సలొనీకయులకు వ్రాసిన రెండు పత్రికల్లో ప్రభువు యొక్క రాకడను కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నాడు, వివరిస్తున్నాడు. ఈ వాక్య భాగాలన్నీ ఎలాగు కలిసి కుదుర్చుకొన్నాయి అనే విషయాన్ని మనం తెలుసుకొనుటకు సహజంగా యిష్టపడుతాం. "పరలోకమునుండి వచ్చు మన నివాసమును" ఎప్పుడు "ధరించుకుంటాం"? ఏ రూపంగా ఈ నివాసమును యిప్పుడు "కలిగియున్నాం"? "ఎలా" మరియు "ఎప్పుడు" అనే ప్రశ్నలు అనేక సంవత్సరాలుగా ప్రజలను ఆకర్షించింది.

ఈ కడవరి యుగంలో, కాల సమాప్తిని గూర్చిన చర్చనీయాంశం ఎక్కువ ప్రజలను ఆకర్షించినంతగా మరే అంశం ఆకర్షించలేదు. ప్రజలకు ఈ విషయం పై లోతైన అవగాహన కలిగించడానికి ఎన్నెన్నో పుస్తకాలు, పత్రికలు, సినిమాలు యింకా ఎన్నెన్నో ప్రసారమాధ్యమాల ద్వారా సమాచారన్ని అందిస్తూ ఎప్పుడు దేవుడు ఈ చరిత్రను ముగింపుకు తీసుకువస్తాడా అనే సంగతి గురించి సాధ్యమైనంతవరకు అవగాహన కల్పించుచున్నారు. వాళ్ళకు ఒక పేరుగాంచిన సంఘాన్ని చూచే కంటే ఏదో ఊహల ప్రశ్నలకు, బాగా కనబడే విజయాలే కావాలి అని ఎదురుచూస్తున్నారు. ఎంతో కష్టతరమైన 5:1-4 వచనాలతో వాటిని వివరించడానికి పౌలు ప్రయత్నిస్తున్నాడు. ప్రస్తుతం మనం నివసిస్తున్న గుడారానికి, దేవుడు ఏర్పాటుచేసిన నివాసానికి మరియు శిథిలమైపోవు యీ గుడారమునకు మధ్యగల గొప్ప వ్యత్యాసాన్ని మనకు కళ్ళకు కట్టినట్టుగా చూపాలని పౌలు యిష్టపడుచున్నాడు. ఒకటి దృశ్యమైన విషయాలకు సంబంధించినది రెండవది అదృశ్య ప్రపంచానికి సంబంధించినది.

"భూమిపై గుడారము" మన శరీరమునకు చిహ్నంగా సరిపోయింది. తన అనారోగ్యంనుండి కోలుకున్న రాజైన హిజ్కియా అంటున్న మాటలను యెషయా 38:12లో నమోదు చేస్తున్నాడు.

> నా నివాసము పెరికివేయబడెను గొఱ్ఱెలకాపరి గుడిసెవలె అది నాయొద్దనుండి ఎత్తికొని పోబడెను. నేయువాడు తన పని చుట్టుకొనునట్లు నేను నా జీవము ముగించుచున్నాను. ఆయన నన్ను బద్దెనుండి కత్తిరించుచున్నాడు ఒక దినములోగా నీవు నన్ను సమాప్తి చేయుచున్నావు.

"జిగటమంటి యిండ్లలో నివసించువారి" (యోబు 4:19) బాధాకరమైన దుర్భరమైన జీవితం గురించి యోబు వివరిస్తున్నాడు. గుడారం అనే ప్రతిబింబం మన దేహాల ఉనికి ఎంత లయమైపోవునదో, అనే దాని గురించి మనకు సలహాయిస్తున్నట్లున్నది. అందుచేత ఈ గుడారంలో జీవితం భారంతో మూల్గడం అనే వింతైన వాస్తవమును పౌలు వివరిస్తున్నాడు (5:2, 4). "ఈ భూమిపైని గుడారము" ఎంతో శిథిలమై పోయే వస్తు సముదాయంతో చేయబడి చివరకు నశింపజేయబడునదే (5:1).

పౌలును విమర్శించినవారు సైతం "భూమిపై గుడారం"లో నివసించువారు భారము మోసుకొని మూల్గుచున్నారో చూడగలరు. ఈ "గుడారం" శిథిలమై లయమై పోవునది కాబట్టి అతని సేవకూడా వృథా అయినదేనంటూ తీర్మానించారు. అయితే పౌలుకు వేరొక దృక్పథం ఉంది. అతనిలా అంటున్నాడు, "వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము" (5:6). దృశ్యమైనటువంటి నియమ నిబంధనావళికి అతడు తన

సేవను పరిమితం చేసుకోలేదు. ఎందుచేతనంటే, ఈ శిథిలమై లయమైపోవునటువంటి గుడారం నిత్యంగా నిలిచే నివాసంచే మార్చబడుతుందని అతనికి తెలియును గనుక. ఈ నివాసం “చేతిపని కాక పరలోక నిత్యనివాసము” (5:1). ఈ నిత్య నివాసమును కలిగియున్నాడని “ఎరిగి” (5:1) భారముతో మూల్గులతో నిరాశ నిస్పృహలతో పరిస్థితులున్నా తట్టుకుంటున్నాడు.

“వెలిచూపువలన కాక విశ్వాసముతో” నడుచుకోవడం క్రైస్తవుని చిహ్నం (5:6). “వెలి చూపువలన” నడుచుకోవడమెంతో సులువు అనుకున్నట్లు పౌలు విమర్శకుల్లాగ మనమున్నట్లున్నాము. క్రైస్తవ జీవితం అనగానే “ఈ లోకంనుండి బయటపడినట్లే” ఈ లోక శ్రమలు ఆందోళనలనుండి దూరమైనట్లే నంటు ఆలోచించడానికి కొంతమంది యిష్టపడుతుంటారు. పౌలు 12:2 వచనంలో తాను మూడవ ఆకాశానికి ఎత్తబడినప్పటి అనుభవం ప్రస్తావించడాన్ని ఆధారంగా తీసుకొని యిది క్రైస్తవ జీవితం “ఈ లోకానికి వేరుగా” ఉన్న అనుభవాన్నే కోరుకునేవాళ్ళకోసం వ్రాశాడేమో అని అనుకుంటారు. 5:14 వాక్య భాగాన్నిబట్టి ఈ కథకు ఆవలి వైపు మరొక కథ ఉంది. ఆ నివాసమును దీని పై ధరించుకొనుటకు “ఆపేక్షించుచు” ఉన్నారు. మనము “విశ్వాసముతో నడచుచూ,” ఎంతో “భారము మోసుకొని మూల్గుచున్నాము” (5:4). చూచుచున్న దానికోసం నిరీక్షించే విశ్వాసం ఒక విశ్వాసమే కాదు (పోల్చు రోమీయులకు 8:24). ఈ లోకంలో దేవుని కార్యాలకు ఋజువు చూడనప్పటికీ దేవునియందలి నమ్మిక కలిగియుండేదే విశ్వాసం. అప్పటికప్పుడు సూటియైన ఫలితాలు కనిపించనప్పటికి కూడ యేసుయొక్క సిలువను గూర్చిన సందేశాన్ని పంచుకోవడమే యిది కలిగియుంటుంది. స్వచ్ఛమైన క్రైస్తవ్యం అంటే మనము చూడలేని దానిపై మన జీవితాలను కట్టుకోవడంలాంటిది. ఇంకా రావలసిందేదో ఎంతోవుందన్న సంగతి మనకు తెలుసు.

పౌలు బహిర్గతం చేసిన అరుదైన విశ్వాసపు ఒప్పుకోలుకనుగుణమైన ఒక ఒప్పుకోలు ఒక పట్టణంలోని గోడపై వ్రాయబడియున్నది. ఆ పట్టణం పేరు కోలోన్, జర్మనీ దేశానికి చెందింది. ఆ సమయం రెండవ ప్రపంచ యుద్ధ సమయం హోరాహోరీగా హింసాత్మకంగా యుద్ధ దుమారం రేగుచున్న సమయం. ఆ ఒప్పుకోలు యిలా ఉంది:

> ఆ సమయంలో అది వెలుగు హీనమైనప్పటికి; సూర్యుని నేను నమ్ముతాను;
> నేను దాన్ని అనుభవించలేనప్పటికి, ప్రేమను నేను నమ్ముతాను;
> ఆ సమయంలో ఆయన మౌనముగావున్నా, దేవుని నేను నమ్ముతాను.

పరలోక నిత్యనివాసం చూడకపోయినప్పటికి, పౌలు దేవుని పూర్తిగా నమ్మడానికే నిశ్చయించుకున్నాడు.

పౌలు చూడనప్పటికి కూడ, “దేవుని చేత కట్టబడిన నిత్యమైన నివాసము” మనకున్నదని (5:7) “మన మెరుగుదుము” అని పౌలు 5:1లో అంటున్నాడు. ఈ (గుడారము) శిథిలమైపోయినప్పటికి మనము దిగంబరులము కాక వస్త్రములు “ధరించుకొనినవారముగా” ఉంటాము అని పౌలు నిశ్చయంగా నమ్ముతున్నాడు (5:2). ఇక్కడ పౌలు మనము ధరించే నూతన “వస్త్రములు” గురించి మూడు విషయాలను ప్రస్తావించుచున్నాడు, మనకొక “కట్టడం” (*oikodome*), ఒక “గృహం” (*oikia*), మరియు ఒక “నివాసం” (*oiketerion*) ఉంది.

మన భవిష్యత్ గృహము నిత్యమైనది, శ్రేష్ఠమైనదని ఈ మాటలు సంక్షిప్తంగా చెబుతున్నాయి. మన ఆరోగ్యము క్షీణించి పోయినప్పటికి దేవునితో మన సంబంధ బాంధవ్యాలు అంతరించి పోవు అని ఇవన్నీ మనకు గుర్తు చేస్తున్నాయి. దేవునితో కూడవున్నా మన భవిష్యత్‌ను వివరించుకోడానికి అనేక చిహ్నాలు మనం వాడుకోవచ్చు. కాని దానంతటికి ఒకే ఒక నిశ్చయతవుంది: అదేమంటే, దేవుడు ఎన్నడూ అంతంగాని జీవితాన్ని యిస్తానని వాగ్దానం చేశాడు. ఎప్పటికీ ఆగిపోని ఒక ఉద్దేశంలో మనం పరిచర్య చేస్తున్నాం, శ్రమిస్తున్నాం.

## ముగింపు

భవిష్యత్ విషయమై ఊహించడం పౌలుకు అంతగా ఆసక్తి లేదు, లేదా అంతం "ఎలా" "ఎప్పుడు" అంటూ అరకొరగా మాట్లాడం కూడ యిష్టంలేదు. ఒక ప్రక్క దినం దినం క్షీణించిపోతున్న ఆరోగ్యం మరియు తాను వూహించిన ఫలితాలు త్వరగా రాకపోవడంవల్ల తాను ఏ మాత్రం నిరుత్సాహ పడవలసిన కారణాలున్నా తాను నిరుత్సాహ పడడం లేదని తనను విమర్శించేవారికి తాను కనబర్చుకోవాలని అతని ఉద్దేశం. "ఎల్లప్పుడు ధైర్యంగలవారై యుండాలి" అనేదే పౌలు యొక్క దృక్పథం (5:6; పోల్చు 5:8). గొప్ప భవిష్యత్ అనుగ్రహించబడింది అన్న నిశ్చయిత తనకున్నది కాబట్టి సేవలో క్షణీకమైన ఓటమి అతన్ని నిరుత్సాహానికి గురిచేయలేదు. కాబట్టి "వెలిచూపువలన గాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము" అనే దృక్పథం ఒక ప్రభావవంతమైన క్రైస్తవ్యానికి చిహ్నం.